# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**<u>పత్రికా ప్రకటన.</u>** **తేదీ.<u>14.09.2025.</u>**

**<u>ది.13.09.2025 తేదిన జరిగిన మెగా లోక్ అదాలత్ లో 4003 కేసులకు పరిష్కారం చూపడం లో విశేష ప్రతిభ చూపిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్.</u>**

ది **<u>13.09.2025</u>** వ తేదీ నాడు జరిగిన మెగా లోక్ అదాలత్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన రాజీ చేయదగిన కుటుంబ తగాదాలు, రహదారి ప్రమాదాలు, పెట్టి కేసులు, ఇతర కేసులను ఇరుపక్షాల సమక్షంలో సామరస్యంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఉత్తమ మార్గమని, ఎక్కువ పెండింగ్ లో వున్న కేసులను మరియు అన్నికేసుల లోని ఇరుపక్షాల వారితో మాట్లాడి ఎక్కువ కేసులు ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించే విధంగా చూడాలని ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి తగిన సూచనలు మరియు ఆదేశాలను ఇవ్వడం జరిగింది.

నిన్న గౌరవ న్యాయస్థానం వారు నిర్వహించిన మెగా లోక్ అదాలత్ లో నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు అధికారులు మరియు సిబ్బంది కలిసి ఎన్.టి.ఆర్.జిల్లాలో వివిధ కేసులయిన ఐ.పి.సి. కేసులు – 449, స్పెషల్ యాక్ట్ కేసులు – 506 మరియు పెట్టి కేసులు- 3047 మొత్తం 4003 కేసులలో పరిష్కారం చూపడం జరిగింది.

4003 కేసులలో కక్షిదారులు, ఫిర్యాదుదారులను, ఇరువర్గాల సభ్యులను సమన్వయం చేసుకుంటూ వారితో మాట్లాడి వారి యొక్క కేసులను ఈ లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా పరిష్కారం చూపే విధంగా కృషి చేసిన పోలీసు అధికారులు మరియు సిబ్బందిని ఎన్.టి.ఆర్.జిల్లా పోలిస్ కమీషనర్ గారు అభినందించారు.

*** * ***